# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.18.11.2024.

**టెక్నాలజీలో డ్రోన్స్ కు పెద్ద పీట**

**సచివాలయ మహిళా పోలీసులకు డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ.**

నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపిఎస్ గారు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కోవడం ద్వారా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ను నియంత్రించడం, నేరాలును ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు వివిధ వి. ఐ. పి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజశేఖర్ బాబు గారు ప్రత్యేకంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలోనే మొట్టమొదటిసారిగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేయడం జరుతున్న విషయం విదితమే.

శిక్షణ తీసుకున్న మహిళా పోలీసులు లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, అక్రమ ఇసుక రవాణా పై , గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/ సేవించడం /విక్రయించడం మొదలగు అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వలెన్స్ నిర్వహించి వాటి నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టెక్నాలజీ లో డ్రోన్ వినియోగాన్ని పెంచాలనే ఉద్దేశంతో మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

అదే విధంగా సచివాలయ మహిళా పోలీస్ వారికి కూడా డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ అందించి నైపుణ్యం పెంచాలని ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు ఈ రోజు మొదటి విడతగా 35 మంది సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందికి డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ ప్రారంభించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. గారు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు డ్రోన్ ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకోవడానికి వచ్చిన సచివాలయ మహిళా పోలీసులకు డ్రోన్ కెమెరాలు అంటే ఏమిటి, దేనికి ఉపయోగిస్తారు, డ్రోన్ కెమెరాల వలన ఎం ఉపయోగాలు ఉన్నాయి, వీటిని మొదటగా ఎక్కడ ఉపయోగించారు, ఎటువంటి సత్ఫలితాలు ఉంటాయి అనే విషయంపై కూలంకుషంగా వివరించి దిశానిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు ఇన్స్పెక్టర్ హనీష్ గారు, సిబ్బంది మరియు సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

* * *